# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 31 - అక్టోబర్ - 2024 : పేజీలు 8


## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, అక్టోబర్ 30 మనంన్యూస్ ప్రతినిధి :** జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌దీపావళిపండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతోదీపావళిపండుగను జరుపు కోవాలన్నారు. "చెడు మీద మంచి", "దుష్టశక్తులమీద దైవ శక్తి" సాధించిన విజయానికి ప్రతీకగా ఈ "దీపావళి పండుగ " జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకైన దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులునింపాలనిఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ విజయంవైపు అడుగులు వేయాలనిమనస్ఫూర్తిగా కోరుకుంటు న్నామన్నారు. ఈ పర్వదినం ప్రజలందరికీ సుఖ సంతోషాలు,సౌభాగ్యాలు,సిరి సంపదలు తీసుకు రావాలని,అందరిజీవితాల్లోఆనందాలు వెల్లి విరియాలన్నారు. పండుగ సందర్భంగా టపాసులు కాల్చేప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## రు. లక్షతో టిడిపిలో శాశ్వత సభ్యత్వం తీసుకున్న డాక్టర్ శ్రీనాథ్

**పార్టీ సభ్యత్వం అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం అక్టోబర్ 30 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరం లో ఈ.ఎన్.టీ వైద్యునిగా, ప్రసిద్ధి చెందిన జ్వాలాపురం శ్రీనాథ్ లక్ష రూపా యలు కట్టి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు.బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, గుండుమల తిప్పేస్వామి, తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికోసం సీఎం చంద్ర బాబు నాయుడు పడుతున్న కష్టానికి మన సహకారం అవసరమన్నారు.ఆయనకు సహాయ సహకారాలు అందించడం కోసమే తాను పార్టీలో శాశ్వత సభ్యత్వం తీసుకోవడంజరిగింద న్నారు.పార్టీ అభివృద్ధికి తాను పాటు పడతానన్నారు.ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో నగరం అభివృద్ధి బాటలో నడుస్తోందన్నారు.తాను తన ప్రాణం ఉన్నంత వరకు టీడీపీ లోనే కొనసాగుతానని డాక్టర్ శ్రీనాథ్ స్పష్టం చేశారు.

# పల్లెల్లో కలిసి మెలిసి ఉండాలి

- ✦ రెండు గ్లాసుల తగ్గిందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన గ్రామస్తులు
- ✦ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి
- ✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ పి. జగదీష్

*గ్రామాలలో తారతమ్య బేధాలు లేకుండా కలిసికట్టుగా మెలగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ పి.జగదీష్ సూచించారు.పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా బుక్కరాయసముద్రం మండలంలోని కెకె.అగ్రహారం గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్, తదితరులు పర్యటించారు. బుధవారం గ్రామంలో, ఎస్సి కాలనీలో పర్యటించి ప్రజలతో మాట్లాడి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పలు వివరాలు ఆరా తీశారు. ఎస్సీ కాలనీలో జల్లిపల్లి నాగన్న ఇంటికి వెళ్లి ఇంట్లో ఎవరెవరు ఉంటారు, ఏం పని చేస్తారు, పల్లెలో అందరూ కలిసిమెలిసి ఉంటారా, గొడవలు జరుగుతున్నాయా, జాతి పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నాయి, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంజప్ప ఇంటికి వెళ్లి ఇంట్లో గ్యాస్ కనెక్షన్ ఉందా, గ్రామంలో ఆలయం ఉందా, అందరూ వెళ్తున్నారా, ఏమైనా సమస్యలు ఉన్నాయా, అంటూ వివరాలు అడిగి తెలుసుకుని, జిల్లా కలెక్టర్, ఎస్పీలు వారింట్లో మంచినీరు తాగారు. ఈ సందర్భంగా గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని, మెయిన్ రోడ్ నుంచి గ్రామానికి వచ్చే రహదారి వంపులు తిరిగిఉందని, దానిని మరమ్మతులు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోరారు.*



**బుక్కరాయసముద్రం, అక్టోబర్ 30 మనంన్యూస్ :** ఈ విషయమై స్మశాన వాటిక ఏర్పాటుకు భూమిని గుర్తించాలని, రహదారి మరమ్మతుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్డీవో, తహసిల్దార్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.తదనంతరం గ్రామంలోని రామాలయంలోకి జిల్లా కలెక్టర్, ఎస్పీలు వెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం రామాలయం వద్ద ఆరుబయట రచ్చ బండపై ప్రజలతో జిల్లా కలెక్టర్, ఎస్పీలు సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కెకె.అగ్రహారం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం జరుపుకుంటున్నా మన్నారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో చెప్పిన మేరకు ఏఏ గ్రామాలు సమస్యాత్మకంగా ఉన్నాయో అక్కడికి జిల్లా ఎస్పీతో కలిసి వస్తానని అనుకుని ఇక్కడికి రావడం జరిగిందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. చాలా సంవత్సరాల క్రితం రెండు గ్లాసుల పద్ధతి ఉండేదని, కులవారిగామనుషులను విడగొట్టి తక్కువ, ఎక్కువ చూసేది ఉండేదని, ఇప్పుడు అది తక్కువ అయిందని, అయితే సంపూర్ణంగా ముగిసిపోలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా 50, వందల్లో కేసులు ఉన్నా యని, మన మనసులో నుంచి తక్కువ, ఎక్కువ అనే ఆలోచన తీసివేయాలన్నారు. ఇందుకు ముఖ్యమైనది చదువు అని, తప్పనిసరిగా పిల్లలను చదివించాలని, అందరూచదవాలన్నారు. గ్రామంలో స్వేచ్ఛ గా జీవించేలా వాతావరణం తయారు చేసే బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని, ఇందుకు చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ, జిల్లా అధికారులు,

మిగతా 2లో

## పంపనూరులో అంగన్‌వాడి కేంద్రం ప్రారంభం

- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- పాల్గొన్న మాంచో ఫెర్రర్, పరిటాల శ్రీరామ్



**ఆత్మకూరు.అక్టోబర్ 30 మనంన్యూస్ :** ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో నూతన అంగన్ వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు రాప్తాడు ఎమ్మెల్యే తనయుడు యువ నాయకులు పరిటాల శ్రీరామ్, ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచూ ఫెర్రర్, ఐసిడిఎస్ పిడి డా.బిఎన్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తనయులు, ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్, తదితరులు అంగన్ వాడి కేంద్రంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.తదుపరి జిల్లా కలెక్టర్ అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించారు.ఆర్డిటి సంస్థ 21 లక్షల రూపాయల నిధులతో పంపనూరు గ్రామంలో

మిగతా 2లో

## విశ్వకర్మ యోజన లబ్దిదారులకు అధికారులు చేయూత ఇవ్వాలి



మిగతా 2లో

**తనకల్లు, అక్టోబర్ 30 (మనంన్యూస్):** శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధ్యక్షతన ప్రధాన మంత్రినరేంద్రమోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన ఇంప్లిమెంటేషన్ సమావేశం కలెక్టర్ కార్యాలయం నందుజరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకర్స్, ఎం ఎస్ఎంఈ , డిఐఎస్ , ఏపీఐఐసి, వివిధ శాఖకుసంబంధించిన అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి

## పోలీస్ అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ర్యాలీ

**అమరవీరుల పోలీస్ త్యాగాలను మరిచిపోము ✦ జిల్లా ఎస్పీ..వి.రత్న**

పోలీస్ అమరవీరుల త్యాగాలను మరవమని జిల్లా ఎస్పీ వి.రత్న పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి పుట్టపర్తి పట్టణంలోని పోలీసుల ఆధ్వర్యంలో హనుమాన్ సర్కిల్ వద్ద పోలీసు అమరవీరుల స్మరిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీవి.రత్న (ఐపీఎస్ )మాట్లాడుతూ అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తించుకొని వారి సేవలను స్మరించుకుంటూ వారు చూపిన దారిలో మనమందరం ముందుకు నడవాలన్నారు. మన రాష్ట్రంలో బాబా వలి, చంద్రశేఖర్ ఇద్దరు పోలీసులు అమరులయ్యారని, వారోత్సవాల సందర్భంగా వారి కుటుంబాలను కలిసి గౌరవించడం జరిగిందని వారికి ప్రభుత్వ పరంగా రావాల్సిన సహాయ సహకారాలు కూడా అందించడం జరిగిందన్నారు.




**పుట్టపర్తి అక్టోబర్30 మనంన్యూస్ :** అమరులైన పోలీస్ త్యాగాలను మనమందరం గుర్తు చేసుకుంటూ ఈరోజు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమానికి విశేషంగా తరలివచ్చిన పుట్టపర్తి ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుల అమరవీరుల వారోత్సవాలను ఈనెల 21 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా వారిని

మిగతా 2లో

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- రూ.50 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**ఓడి చెరువు, అక్టోబర్ 30,మనంన్యూస్ :** గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.50 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా వైద్యాధికారిని మంజుల వాణి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి నాగేంద్ర నాయక్ జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు సకాలంలో అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేస్తుంద న్నారు. సమాజ మార్పుల వల్ల వాడుతున్న ఆహారం నీటి పరిస్థితుల వల్ల అనేక జబ్బులు మనిషికి వస్తున్నాయని వాటి నిర్మూలనకు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఏదైనా జబ్బు వచ్చిన వెంటనే సంబంధిత ప్రభుత్వ డాక్టర్ను సంప్రదించి పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. ఇలాంటివి ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని సూచిం చారు. ప్రతి ఒక్కరూ నాణ్యమైన ఆహారాన్ని తీసుకొని స్వచ్ఛమైన నీటిని తాగాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అందుకు నిత్యం సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలం దించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు నిత్యం సేవలు అందించినప్పుడే అలాంటి వైద్యులకు సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుకొని మెరుగైన వైద్య చికిత్సలు అందిం చాలని వైద్యులకు సూచించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరూ అలవర్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. జబ్బుతో ఉన్న రోగి డాక్టర్ ను దేవుడితో కొలుస్తారని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషి ఆరోగ్యపు అలవాట్లు మార్చుకోవాలని తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. ప్రతి పేద వాడికి ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య సేవలు అందిస్తోందని ,దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ , డీఐఒనాగేంద్రనాయక్,ఓడిచెరువు మండల వైద్యాధికారులు భాను ప్రకాష్ కమల్ రోహిత్, ఆర్ అండ్‌బి ఈ సంజీవయ్య డిఎ కంబగిరి స్వామి ,టీడీపీమండలకన్వీనర్‌జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టాఓబుల్‌రెడ్డి,ఎంపీపీఫర్విన్‌బాను,పీట్ల సుధాకర్, కాంట్రాక్టర్ లోకేశ్వర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ నరేంద్ర, బీసీ రాష్ట్ర కార్యదర్శి అంజినప్ప, మైనారిటీ నాయకులు నిజాం వలి, మహబూబ్ బాషా ,టీడీపీ ,జన సేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేనిదే టపాసులు విక్రయించరాదు

- టపాసుల విక్రయదారులు నిబంధనలు పాటించాలి
- ఎస్సై మల్లికార్జున రెడ్డి



**ఓడి చెరువు, అక్టోబర్ 30, మనంన్యూస్ :** అనుమతులు లేకుండా నిబంధన లకు విరుద్ధంగా మండలంలో ఎక్కడైనా బాణసంచా అక్రమంగా నిల్వ ఉంచినా, విక్ర యాలు జరిపినా చర్యలు తప్పవు.ప్రమా దాలకు తావు లేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ బాణసంచా నిల్వ ఉంచాలి. లైసెన్స్ పొందిన వారు కేటాయించిన ప్రదేశంలోనే దుకాణం ఏర్పాటు చేసుకుని టపా సులు విక్రయించాలి.నీరు, ఇసుక, తదితర, అగ్నిమాపక సామగ్రిని తప్పనిసరిగా దుకాణాల వద్ద సిద్ధంగా ఏర్పాటు చేసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా అనధికార ప్రదేశాలల్లో నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలపడమైనది. దీపావళి పండుగ రోజు టపాసులు కాల్చే సమయంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు.ఎక్కడైనా అదేని ప్రమాదం జరిగితే వెంటనే డయల్ 100 లేదా డయల్ 112 కి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు తెలియచేసారు.

# కరువు మండలాలుగా ప్రకటించి రైతులను కూలీలను ఆదుకోవాలి



**కళ్యాణదుర్గం అక్టోబర్ 30 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం తహసీల్దారు కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దారు భాస్కర్ కి వినతిపత్రం అందజేసినారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ లో అతివృష్టి అనావృష్టి వల్ల సాగు చేసిన పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగింది కానీ ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో మన జిల్లాలోని 31 మండలాలకు కాను 7 మండలాల్లో మాత్రమే కరువు మండలాలు గా ప్రకటించింది మిగిలిన 24 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించి నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా అదనపు పని దినాలు కలిపించాలని సిపిఎం మండల కమిటీ మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాంఈ ఖరీఫ్ లో సకాలంలో వర్షాలు రాక జిల్లాలోని 3 లక్షల ఎకరాలు బీడుగా పెట్టినారు సాగు చేసిన పంటలు వేరుశనగ పత్తి కంది ఆముదం ఇతర పంటలు జూలై సెప్టెంబర్‌లో వర్షాలు రాకపోవడం తో పూర్తిగా దెబ్బ తిన్నాయి పంటలకు కీలకమైన జులైలో 62 శాతం సెప్టెంబర్ లో 56 శాతం లోటు వర్షపాతం నమోదు కావడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి సకాలంలో వర్షాలు రాక వేరుశనగ ఎదగకపోవడంతో వేర్లు బలహీనపడి కాయలు దిగలేదు చెట్టుకు ఐదు కాయలు కూడా రాలేదు పత్తిలో చెట్టుకు 80 నుంచి 90 కాయలు ఉండాల్సి ఉండగా పెరగకపోవడంతో 20 నుంచి 30 కాయలు ఉండడంతో దిగుబడి తగ్గినది ఆముదం ఒక కంకికి మించి రాలేదు కందిలో మొక్క విస్తరించకపోవడంతో తెగులు సోకడంతో 30శాతం కూడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదని అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వం జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలు గా ప్రకటించాలి మొత్తం ఖరీఫ్ సగటు వర్షపాతం ఆధారంగా కరువు మండలాలు ప్రకటించడం సరైన విధానం ఖరీఫ్ లో పంటలకు జూలై సెప్టెంబర్ నెల కీలకం ఆ నెలలో లోటు వర్షపాతం నమోదు అవ్వడం తో పంటలు దిగుబడి రాకుండా నష్టపోవడంజరిగింది.కావున ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితా సవరించి మిగతా 24 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించి పంట నష్టపరిహారం వెంటనే విడుదల చేసి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ ద్వారా అదనపు పని దినాలు కల్పించి 600 రూపాయలకు తక్కువ కాకుండా వేతనం అమలయ్యేటట్టు చూడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

## సీనియర్ జర్నలిస్ట్ జయరామిరెడ్డికి ఏ.పి.జె అబ్దుల్ కలాం లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు



**అనంతపురం అక్టోబర్ 30 మనంన్యూస్ :** సత్యసాయి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు టి. డి. జయరామిరెడ్డికి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు లభించింది. విజయవాడకు చెందిన తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారు ప్రతియేటా వివిధ రంగాలలో నిష్ణాతులైన వారికి అవార్డులు ఇస్తున్నారు.అదేవిదంగా జర్నలిజంలో నిష్ణాతులైన సత్యసాయి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ టి. డి. జయ రామిరెడ్డికి అవార్డును ప్రకటించారు.నవంబర్ 3న విజయవాడలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థవారు జయరామిరెడ్డికి అవార్డును ప్రధానం చేయనున్నారు. జయ రామిరెడ్డికి గత నెలలో బెంగుళూరుకు చెందిన సోమలరాజు ఫౌండేషన్ వారు భారత సేవా రత్న అవార్డునిచ్చి సత్కరించడం జరిగింది. నేడు విజయవాడ తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారు డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలాం లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును ప్రకటించడం పట్ల పలు జర్నలిస్ట్ సంఘాల వారు, పాత్రికేయులు ఆయనను అభినందించారు.

## ఉపాధి పనులను వేగవంతం చేయండి

ఎంపిడిఓ రామారావు

**అమరాపురం,అక్టోబర్30,మనంన్యూస్:** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వార మండలంలో చేపట్టిన ఉపాధి పనులను వేగవంతం చేయాల్సిందిగా ఎంపిడిఓ రామారావు సూచించారు. తన కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న వివిధ పనులుపట్ల పంచాయతీల వారిగా సమీక్షించారు.మండలంలో ప్రస్తుతం వర్షాలు బాగాపడుతున్నందున కూలీల శాతం పెంచుతూ టార్గెట్ పూర్తి చేయాలన్నారు. అదేవిదంగా పల్లెపండుగ పంచాయతీ వారోత్సవల్లో భాగంగా సిమెంట్ రోడ్లు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్న నేపథ్యంలో వాటిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ జగదీష్, ఎపిఓ జగదీష్,బిపిఓ హనుమంతరాయప్ప, టిఎ లు హెంద్రి అరుణ్ కుమార్, లావణ్య ,గంగప్ప,మంజునాథ్,సిఓ అండ్ ఎఏ రాహిత్, ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.



## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- టపాకాయల దుకాణాలను పరిశీలించిన తహసీల్దార్ కరుణాకర్

**మడకశిర, అక్టోబర్ 30,మనంన్యూస్:** దీపావళి పండుగ సందర్భంగా తపాకాయల విక్రయ దారులు నిబంధనలను అతిక్రమిస్తే మాత్రం తగిన చర్యలు తప్పవని మడకశిర తహసీల్దార్ కరుణాకర్ తెలిపారు. మడకశిర పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన టపాకాయల విక్రయ కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు.దీపావళి పండుగ సందర్భంగా మడకశిర పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన టపాకాయల దుకాణాలను బుధవారం ఆయన పరిశీలించారు. టపాసులు యజమానులు తీసుకొన్న లైసెన్సులను తహసీల్దార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. టపాసులు విక్రయాలు పట్ల తహసీల్దార్ పలు సూచనలు, సలహాలునిచ్చారు.



## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

- రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి



**గుడిబండ, అక్టోబర్ 30,మనంన్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుఆదేశాలమేరకు చేపట్టిన తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాల్సిందిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తెలిపారు. బుధవారం మండలంలోని పంచాయతీ కేంద్రమైన జమ్ములబండలో పార్టీ నాయ కులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రతి కార్యకర్త కూడా సభ్యత్వం తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రతి కుటుంబాల్లో సభ్యత్వం నమోదులో చురుకుగా పాల్గొని అధిక సంఖ్యలో సభ్యత్వం ప్రక్రియను ముమ్మరంచేసి విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డి. శ్రీనాథ్, నాయకులు బూధిపల్లి జయరాం యాదవ్, మాజీ ఎంపిటిసి వెంకటేష్, భోజరాజు, నాగేంద్ర,భీమేష్, తదితరులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ముగిసిన వర్క్‌షాప్



**అనంతపురం, అక్టోబర్ 30 మనంన్యూస్ :** స్థానిక పీవీకేకే ఇంజనీరింగ్ కాలేజ్ (అటానమస్)లో 'మానవతా విలువలు మరియు ఒత్తిడి నియంత్రణ' అనే అంశంపై మూడు రోజుల వర్క్‌షాప్ ముగిసింది. చివరి రోజున ముగింపు కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సైకియాట్రిస్టిక్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడిని తట్టుకుంటూ వారి యొక్క ఆశయాలను ఎలా నెరవేర్చుకోవాలో చక్కగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యార్థులు విలువలను పాటిస్తూ, ఒత్తిడి నుంచి బయటపడి వారు నెరవేర్చుకోవాల్సిన నిర్దేశాలను ఎలా అవరోధించాలో వివరించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రవికుమార్‌ని, వివిధ సెషన్స్‌లో సహకారాన్ని అందించిన వక్తలని దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దీప్తి జోవర్ధన, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ మనోహర్ రెడ్డి, కోఆర్డినేటర్, హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతులు డాక్టర్ లక్ష్మీనరసప్ప, డాక్టర్ కిరణ్ కుమార్ రావు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వృత్తిపట్ల సేవా భావాన్ని అలవర్చుకోవాలి

పోస్టల్ ఎస్.పి. విజయ్ కుమార్




**ఓడి చెరువు, అక్టోబర్ 30,మనంన్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని పోస్టల్ ఉద్యోగులు వృత్తిపట్ల సేవాభావంతో పనిచేయాలని హిందూపురం పోస్టల్ సూపరింటెండెంట్‌విజయ్‌కుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ మల్లికార్జున పేర్కొన్నారు. హిందూపురం డివిజన్ కేంద్రంలో బుధవారం పోస్టల్ భీమా డిపాజిట్ల సేకరణలో ప్రతిభా పుష్కర అవార్డులు కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యధికంగా ఇన్సూరెన్స్‌పాలసీల సేకరణలో విశేష కృషి చేసిన దబురువారి పల్లి బి.పి.ఎం ఎద్దుల కరుణాకర రెడ్డి ప్రథమ స్థానానికి ఎంపికై యారు. ఈ సందర్భంగా ఎద్దుల కరుణాకర రెడ్డిని అభినందిస్తూ పోస్టల్ ఎస్పి జ్ఞాపిక, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా పోస్టల్ ఎస్పీ విజయ కుమార్‌మాట్లాడుతూప్రతి ఉద్యోగి క్షేత్రస్థాయిలో ప్రజలతో మరింత మమేకమై నూతనఖాతాలు,భీమాపాలసీలు,నెలవారీసేవింగ్ ఖాతాలను విరివిగా చేప ట్టాలన్నారు.ఖాతాదారులకునిత్యంఅందుబాటులో ఉంటూ, సేవలు అందిస్తే మంచిఫలితాలుసాధ్యం అన్నారు. అమడగూరు సబ్ పోస్టు మాస్టర్ తిరుపాల్ నాయక్‌పోస్టల్‌ఉన్నతాధికారులనుంచిఉత్తమఅవార్డును అందుకున్నారు.

## నవంబర్ 2న అమరాపురం మండల సర్వసభ్యుల సమావేశం

– ఎంపిడిఓ రామారావు



**అమరాపురం, అక్టోబర్ 30,మనంన్యూస్:** నవంబర్ 2న శనివారం అమరాపురం మండలంసర్వసభ్యుల సమావేశం నిర్వహించ నున్నట్లు ఎంపిడిఓ రామారావు తెలిపారు. బుధవారంతన కార్యాలయంలో విలేకరులతో ఆయనమాట్లాడుతూఎంపీపీ ఈరన్న అధ్య క్షతన మండల పరిషత్ సమావేశ భవనం నందు ఉదయం 10–30 గంటలకు జరిగే సర్వసభ్యుల సమావేశానికి జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, మండలంలోని అన్ని శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు తప్పక హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు. అధికారులు తమ తమ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు సరైన నివేదికలతో సమావేశంనకు పాల్గొనాలన్నారు.

# ఎస్సీ, ఎస్టీల నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, అక్టోబర్ 30 మనం బ్యూరో :** షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను నిష్పక్షపాతంగా పూర్తిస్థాయిలో అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖర్చు చేసేలా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీల నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. మెప్మా పరిధిలో బ్యాంకు లింకేజికి సంబంధించి ఎస్సీ, ఎస్టీలకు మరింత లబ్ధి చేకూర్చాలన్నారు. పీఎం స్వానిధి కింద దృష్టి సారించి రుణాల మంజూరులో లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఎవరు బడి బయట ఉండకుండా బడిలో ఉండేలా చూడాలన్నారు. బలహీన వర్గాలకు సహాయం చేయాలన్నారు. ఉద్యాన శాఖ కింద కూడా ఎస్ సి, ఎస్.టి లకు లబ్ధి చేకూరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన పథకాల లబ్ధి 100 శాతం అందించాలన్నారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పూర్తి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశమై పథకాల అమలు పురోగతిలో ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన లబ్ధిని తప్పనిసరిగా అందించాలన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం రెగ్యులర్, కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాల నియామకాలను చేపట్టాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఆయా శాఖలలో స్పష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎస్టీ కార్పొరేషన్ ఈడి, జిల్లా సిరికల్చర్ అధికారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పట్టు పరిశ్రమ షెడ్ల నిర్మాణ లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. బ్యాక్ యార్డ్ పౌల్ట్రీకి సంబంధించి డిఆర్డిఏ పిడి, ఎస్టీ కార్పొరేషన్ శాఖల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి కేటాయించిన లక్ష్యాన్ని వచ్చే డిసెంబర్ నాటికి పూర్తిస్థాయిలో చేరుకోవాలన్నారు. హౌసింగ్ కింద ఇళ్ల నిర్మాణాలు వేగవంతంచేసేందుకుస్వయం సహాయక సంఘాల లో ఉన్న ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. రుణాలు మంజూరు చేసి లక్ష్యాలను చేరుకునేందుకు వేగంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లా పరిషత్ నుంచి ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రావాల్సిన నిధులు అందించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు, పాఠశాలలు, హాస్టల్ లలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ హాబిటేషన్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సిసి రోడ్లు, బీటీ రోడ్లు, ఇళ్ల నిర్మాణం, కుళాయిల ఏర్పాటు, అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నవంబర్ 1న పెన్షన్ల పంపిణీ సజావుగా చేపట్టాలని, పెన్షన్లపంపిణీలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా టాప్ త్రీ లో ఉండాలన్నారు. పెన్షన్ల పంపిణీ పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని డిఆర్డిఏ పిడిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎఫ్.పి షాపులనుపరిశీలనచేయాలనిడిఎస్ఓకు సూచించారు. సమావేశంలో బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, జడ్పీ సిఈఓ వెంకట సుబ్బయ్య,వ్యవసాయశాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, సిపిఓ అశోక్ కుమార్, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్.ఈ సంపత్ కుమార్, మైనర్ ఇరిగేషన్ ఎస్.ఈ విశ్వనాథరెడ్డి, డ్వామా పిడి సలీం భాష, ఫిషరీస్ డిడి శ్రీనివాస్ నాయక్, డిసిఓ అరుణకుమారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డిఈఓ ప్రసాద్ బాబు, గ్రౌండ్‌వాటర్ డిడి తిప్పేస్వామి, సంబంధిత శాఖల అధికారులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# మాలల సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి



**హిందూపురం టౌన్ అక్టోబర్ 30 మనంన్యూస్ :** డిసెంబర్ 14 న అనంతపురంలో నిర్వహించనున్న మాలల సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు వ్యవస్థాపకులు మల్లెల వెంకటరావు పిలుపునిచ్చారు. మాలల సింహగర్జన సభను విజయవంతం చేసేందుకు మాల కులస్తులను ఏకతాటిపై తెచ్చేందుకు వీలుగా బుధవారం హిందూపురం విచ్చేసిన వెంకట్రావు స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ క్రీమీ లేయర్ చేయాలని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు రద్దు చేయాలని డిసెంబర్ 14న మాలల సింహగర్జన సభను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కోటి మందికి పైగా ఉన్న మాలలు ఐకమత్యంగా లేనందు వల్లనే రాజకీయంగా ఆర్థికంగా విద్యా ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అన్ని అవకాశాలు మాదిగలకే ఇస్తున్నారని మాలలను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు జరిగినప్పుడు మాత్రమే బూటకపు హామీలు ఇస్తూ గెలిచాక మాలలను రాజకీయ నాయకులు,అధికారులు అణచివేస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులను అధిగమించడానికి అనంతపురంలో డిసెంబర్ 14నమాలలసింహగర్జన బహిరంగ సభను ఏర్పాటు చేయడమైందన్నారు. ఈ కార్యక్రమానికి మాల కులస్తులందరూ హాజరై సింహగర్జన సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గ కమిటీని నూతనంగా ఎన్నుకున్నట్లు వెంకట్రావు తెలియజేశారు. కమిటీలోనరసప్ప,భాస్కర్,నరేష్,ముద్దు, అశోక్, నారాయణ, అశోక్, ప్రభాకర్ లను నియమించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

# కీటక జనిత నివారణ మందుల పంపిణీ

**ఉరవకొండ, అక్టోబర్ 30, మనంన్యూస్:** కాలానుణ వ్యాధుల నివారణకు సంబంధించి కీటక జనిత నివారణ మందులను బుధవారం ఎంపీడీవో రవి ప్రసాద్ చేతులు మీదుగా మండలంలోని అన్ని గ్రామాలకు పంపిణీ చేశారు. అనంతపురం జిల్లా మలేరియా కార్యాలయం వారు ఆబెట్ పైరిత్రాయిడ్ క్రిమిసంహారక మందులను పంపిణీ చేశారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ వారి ఆదేశాలతో మండలంలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, బోదకాలు మెదడు వాపు మొదలకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టుటకు కీటక జనిత దోమల నివారణ కోసం పంపిణీ చేయటం జరుగుతోందని ఉరవకొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. ఈ మందులను ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి వారి యొక్క రామాలయందు మండలంలో మురికి కుంటలు మురికి కాలువలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో మలేరియా వర్కర్ల తో పిచికారి చేయించాలని సూచించారు.



## సౌత్ ఇండియా కబడ్డీ పోటీలకు కేహెచ్ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక



**ధర్మవరం అక్టోబర్ 30 మనంన్యూస్ :** సౌత్ ఇండియా జోన్ కబడ్డీ పోటీలకు పట్టణంలోని కే. హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి బి. శ్రీనివాసులు ఎంపిక అయ్యారు. బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న శ్రీనివాసులు ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ కే.ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థి శ్రీనివాసులును అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19, 20వ తేదీలలో ఎస్కే యూనివర్సిటీ నిర్వహించిన సెలెక్షన్లలోతమవిద్యార్థిశ్రీనివాసులుఉత్తమప్రతిభకనబరిచి ఎస్కే యూనివర్సిటీ జట్టుకు ఎంపిక కావడం జరిగిందన్నారు.ఎంపికైన ఈ విద్యార్థి తమిళనాడు ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఈనెల 31 నుండి ప్రారంభమయ్యే సౌత్ ఇండియా కబడ్డీ పోటీలకు ఎస్కే యూనివర్సిటీ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తమ కళాశాలలో విద్య తో పాటు అన్ని రకాల క్రీడలకు ప్రత్యేక శిక్షణ ఉంటుందని తెలిపారు. కాగా సౌత్ ఇండియా కబాడీ పోటీలకు ఎంపికైనవిద్యార్థిశ్రీనివాసులునుకళాశాల ప్రిన్సిపాల్ తో పాటు ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్,అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణనపై శిక్షణ




**పెనుకొండ అక్టోబర్ 30 మనంన్యూస్ :** సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణనపైశిక్షణకార్యక్రమం నిర్వహించారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని సచివాలయాల సిబ్బందికి నైపుణ్య గణనపై అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్ కృష్ణ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ రోజుకు పాతికమందితో సర్వే నిర్వహించాలని తెలిపారు.సర్వేలో యువతి యువకులలు ఏలాంటి నైపుణ్యం కలిగి ఉన్నారు భవిష్యత్తులో ఎలాంటి నైపుణ్యతను కోరుకుంటున్నారు, విద్యార్హతలు వంటి విషయాలు సేకరించాలన్నారు .యువతలో నైపుణ్యతను అభివృద్ధిపరిచి రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. రాష్ట్రంలో ఉన్న నైపుణ్యతను బట్టి కొత్త పరిశ్రమలు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.సర్వే నవంబర్ మొదటి వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు .శిక్షణ కార్యక్రమంలో ఈవోఆర్డి శ్రీదేవి సచివాలయల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధార్ ఏర్పాటు

**ఆమడగూరు, అక్టోబర్ 30 మనంన్యూస్ :** మండల పరిధిలోని శీతి రెడ్డి పల్లి సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధార్ ప్రత్యేక క్యాంపు ఏర్పాటుచేసినట్లుకళాశాలప్రిన్సిపల్ప్రభాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూప్రభుత్వజూనియర్కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తమ ఆధార్ కార్డులో తప్పులను సరిచేసేందుకు ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేసి నట్లు ఆయన తెలిపారు. ఆధార్ క్యాంపుకు వచ్చే విద్యార్థులు తమ ఆధార్ కార్డు, పదవ తరగతి మార్క్స్ కార్డ్, లేదా పదవ తరగతి టిసి తీసుకుని వచ్చిఆధార్లో తప్పుఒప్పులను సరిచేసుకునేందుకు ఆధార్ ప్రత్యేక క్యాంపులనుఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆధార్ క్యాంప్ ప్రతినిధి అశోక్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



# టపాకాయల విక్రేతలు నిబంధనలు పాటించండి

– అన్ని ఏర్పాట్లుతోనే టపాసులు అమ్మకాలు నిర్వహించాలి – అర్బన్ సిఐ రామారావు



**మడకశిర, అక్టోబర్ 30,మనంన్యూస్:** దీపావళి పండుగ సందర్భంగా టపాకాయలు అమ్మకాలకు ప్రభుత్వ అనుమతి పొందిన విక్రేతలు నిబం ధనలు తప్పకుండ పాటించాలని అర్బన్ సిఐ ఎం. రామారావు తెలిపారు.మడకశిర పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో టపాకాయల విక్రేత కేంద్రాలను బుధవారం సీఐ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రత్న వారి ఆదేశాల మేరకు, పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వరలు వారి సూచనల మేరకు,జిల్లా కలెక్టర్ వారి అనుమతితో పట్టణంలో చేపట్టిన టపాసులు విక్రేతలు విక్రయ కేంద్రాలు వద్ద ఏర్పాటు చేసుకున్న ఫైరింగ్ తదితర ఏర్పాట్లును తనిఖీలు చేపట్టామన్నారు.తాత్కాలిక బాణాసంచా కేంద్రాలను మడకశిర ఫైర్ ఆఫీసర్, రెవెన్యూ అధికారులతో కలసి తనిఖీ చేసి బాణా సంచా కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విక్రయదారులకు పలు సూచనలు, సలహాలు ఇస్తూ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుని వ్యాపారం చేసుకోవాల్సిందిగా సీఐ వివరించారు. మడకశిర మండల ప్రజలకు సీఐ రామారావు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు.బాణా సంచా కాల్చు సమయములో తగు జాగ్రత్తలు పాటిస్తూ,ముఖ్యంగా పిల్లలు టపాకాయలు కాల్చు సమయములో పెద్దలు వారి వెంట ఉండి ఎలాంటి అవంచానియ సంఘటనలకు చోటు ఇవ్వకుండా వ్యవహరించాల్సిందిగా సీఐ కోరారు.

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళి



**అమడగూరు అక్టోబర్ 30 మనంన్యూస్ :** మండలంలో ని బస్టాండు ప్రాంతం లో అమరవీరుల ప్రాణ త్యాగాలకు ,విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ వీరమరణం పొందిన అమరవీరుల గౌరవార్థం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం, దేశ ఔన్నత్యం కోసం పోరాడి ప్రాణాలు వదిలిన వారి సేవలను గుర్తు చేసుకుంటూ ఈరోజు కొవ్వొత్తులతో బస్టాండ్ ప్రాంతంలోమానవహారంగాఏర్పడిఘన నివాళులు అర్పించారు. ఎస్సై వెంకట్ నారాయణ మాట్లాడుతూ ఇది నిర్వహణలో ప్రాణాల సైతం లెక్కచేయకుండా పోరాడి వీర మరణం పొందిన పోలీసు అమరవీరులకు అమడగూరు పోలీస్ సిబ్బంది తరపున నివాళులు అర్పించడం అయినది బస్టాండ్ ప్రాంతం నుంచి బ్యాంకు సర్కిల్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్ నారాయణ, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ జేబీ ఉల్లా , గ్రామస్తులు ,యువకులు పాల్గొన్నారు

## టిడిపి సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

– రాష్ట్ర కుంచిటివక్కలిగ సాధికారత కన్వీనర్ పాండురంగప్ప



**రొళ్ల, అక్టోబర్ 30,మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాల్సిందిగా రాష్ట్ర కుంచిటివక్కలిగ సాధికారతకన్వీనర్ విఎం పాండురంగప్ప తెలిపారు. మండల కేంద్రమైన రొళ్ల పార్టీ కార్యాలయంలో పాండుతో పాటు, జిల్లా కార్యదర్శి రవిభూషణ్, మండల కన్వీనర్ దాసిరెడ్డి లు కలసి విలేకరులతో మాట్లాడారు. ప్రతి టిడిపి కార్య కర్తలుగ్రామాలలోఅత్యధికశాతం పార్టీ సభ్యత్వనమోదుకు పాటుపడాల న్నారు. అదేవిదంగా సభ్యత్వం తీసుకున్న వారికి కలిగే ప్రయోజనాలు పట్ల స్పష్టంగా వివరించాలన్నారు.ఏది ఏమైనను ప్రతి కార్యకర్తలు తప్పకుండ పార్టీ సభ్యత్వం తీసుకోవాల్సిందిగావారుకోరారు.కార్యక్రమంలోయువనాయకులు రవికుమార్, నవీన్ కుమార్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పదవి విరమణ అత్యంత ఆనందదాయకం



పదవి విరమణ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్ఎం రమేష్

**తనకల్లు, అక్టోబర్ 30 (మనంన్యూస్):** మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి కే సి వేమయ్య పదవివిరమణ కార్యక్రమానికి ఆర్ ఎంటి. రమేష్ హాజరయ్యారు. అనంతరం తోటి బ్యాంక్ అధికారులు పదవి విరమణ చేస్తున్న వేమయ్యకి దుస్సాల వాళ్ళతో సన్మానించి మెమొంటోను బహుకరించడం జరిగింది. అదేవిధంగా వివిధ గ్రామాలలో బీసీలుగా ఉద్యోగాలను నిర్వర్తిస్తున్న సిబ్బంది కలసి సన్మా నం నిర్వహిం చారు. తోటి అధికారులు మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా పదవి విరమణ చేస్తున్నటు వంటి వేమయ్య, మంచి సహృదయం కలిగిన వ్యక్తి అని, ఎప్పుడు కూడా విధి నిర్వహణలో సక్రమంగా నిర్వహిస్తూ బ్యాంకుకు వచ్చేటు వంటి ప్రజలను, బ్యాంకు ఖాతాదారులను సగరువంతో మాట్లాడి వారికి తగిన పనిని దగ్గరుండి చేసి పంపించే వారిని, బ్యాంక్ వస్తున్న ప్రజలను ఆప్యాయతతో మాట్లాడుతూ ప్రజల మొన్ననలను మంచి పేరు తెచ్చుకున్న వేమయ్య ఈరోజు రిటైర్మెంట్ రావడం ఎంతో బాధగా ఉందని, ముమ్ముందు కుటుంబంతో కలిసి ఆనందంగా శేష జీవితం గడపాలని ఈ సందర్భంగా తెలియజేశారు. బ్యాంకు ఉద్యోగులు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగస్తునికి కూడా ఉద్యోగంలో చేరినటువంటి ఆనందం తిరిగి పదవి విరమణ చేసేట ప్పుడుఉన్న ఆనందంసుదీర్ఘకాలం పనిచేసినటువంటి సుదీర్ఘ కాలం పనిచేసినటువంటి జ్ఞాపకాలతో నెమరు వేసుకుంటూ ఇప్పటినుంచి ఏ టెన్షను లేకుండా కుటుంబంలో ఆనందంగా గడిపి మంచి ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సూర్యతేజ,ఫీల్డ్ ఆఫీసర్, త్రినాధ్ బాబు, క్యాషియర్ శంకర్ నాయక్, ఆఫీసు అసిస్టెంట్ సుందర్ రెడ్డి,బీసీలు శివ శంకర్,అలీసాబ్,రమణమ్మ,గంగరాజు,మౌనిక,శైలజ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**ఆమడగూరు, అక్టోబర్ 30 మనంన్యూస్ :** మండలంలో వివిధ రోగాలతో బాధపడుతున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సత్య సాయిజిల్లా డిఎంహెచ్ఓ మంజువాణి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వా సుపత్రిని డీఎంహెచ్ఓ మంజువాణి తనిఖీ చేశారు. తొలుత సిబ్బంది హాజరు పట్టికను , ఆసుపత్రిలోని పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై డీఎంహెచ్ఓ వైద్యాధికారిణి మోనా ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. సిబ్బంది పనితీరుపై డి ఎం హెచ్ ఓ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రోగుల వార్డులను, మందుల గదులను, ల్యాబ్ ను పరిశీలించి రోగులకు అవసరం అయ్యే మందులను ఆసుపత్రిలో నిల్వ ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వారికి వైద్య సేవలను అందించాలని ఆమె సూచించారు. ఆసుపత్రిలో తగినన్ని మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.



ఈ కార్యక్రమంలో డి ఐ ఓ నా గేంద్ర నాయక్, వైద్యాధికారిణి మోనా, అపర్ణ, సిహెచ్ఓ బావ ఫక్రుద్దీన్, వైద్య సిబ్బంది నాగమ్మ, జిలాన్ భాష, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారు శ్రావణి



గార్లదిన్నె అక్టోబర్ 30 మనంన్యూస్ : ప్రజలందరూ దీపావళి పండుగను ఘనంగా జరుపుకోవాలని అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సింగన మల ఎమ్మెల్యే బండారు శ్రావణి ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరిసంపదల రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని అన్నారు. ముఖ్యంగా టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా పిల్లలు పెద్దల సమక్షంలో వాటిని వెలిగించాలన్నారు. అందరి జీవితాల్లో ఈ దీపావళి పండగ కొత్త వెలుగులు నింపాలని , కోటి ఆనందాల దీపావళి వెలగాలనిఆమె కోరారు.

## ఉద్యోగం రాలేదని మనస్థాపంతో యువతి ఆత్మహత్య



బెలుగుప్ప అక్టోబర్ 30 మనంన్యూస్ : జీడిపల్లి గ్రామానికి చెందిన నవ్య అనే యువతీ ఉద్యోగం రాలేదని మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుందని బెలుగుప్ప ఎస్సై శివ తెలిపారు. మృతురాలు అనంతపురం పట్టణ నందు ఉన్న చైతన్య కాలేజీలో డిగ్రీ పూర్తి చేసి సాఫ్ట్వేర్ కోర్స్ అయినా పైతాన్ ఫుల్ స్టాక్ అనే కోర్సును హైద రాబాద్‌నగరం నందు కోచింగ్ తీసుకుని కంప్లీట్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే ఈమె ఉద్యోగ కోసం చాలాసార్లు ఇంటర్వ్యూలకు కూడా హాజరవడం జరిగింద న్నారు. ఎంత ప్రయత్నించిన ఉద్యోగం రాకపోవడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శివతెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## టిటిడి పాలక మండలి సభ్యులుగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



మడకశిర, అక్టోబర్ 30,మనంన్యూస్: ఎన్డిఏ ప్రభుత్వం ఎట్టకేలకు తిరు మల తిరుపతి దేవస్థానముల పాలక మండలిని ప్రకటించనుంది. నూతన టిటిడి చైర్మన్ గా బిఆర్ నాయుడును ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు సమాచారం. ఇదిలాఉండగా టిటిడి పాలకమండలి సభ్యులుగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు అవకాశం దక్కడంపట్ల మడకశిర నియోజక వర్గం టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేసారు. గత వైసిపి పాలనలో కూడా టిటిడి బోర్డు పాలక మండలి సభ్యులుగా మడకశిర మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామిని నియమించిన విషయం తెల్సిందే.

## పౌర హక్కులపై అవగాహన

పెనుకొండ అక్టోబర్ 30 మనంన్యూస్ : స్థానిక పట్టణ పరిధిలోని ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రజలకు పౌర హక్కులపై ఎస్సై వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. పౌరులు కలిగివుండే హక్కులతో పాటు బాధ్యతలు నెరవేర్చవలసి ఉంటుందని అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు.సామాజిక బాధ్యతగా తమ వంతు సామాజిక రుగ్మతలకు నివారించేందుకు కృషి చేయాలన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

కార్పొరేట్ ఆసుపత్రులకు మిన్నగా ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగైన వైద్య సేవలు

వైద్య అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశం – నల్లమాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే



నల్లమాడ అక్టోబర్ 30 మనం న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వైద్యాధికారులకు సూచించారు. నల్లమాడ మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిసమీక్ష సమావేశానికి బుధవారం విచ్చేసిన ఎమ్మెల్యేముందుగాప్రభుత్వ ఆసుపత్రిలో గదులను, వైద్య సేవలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న వైద్య మందులు పరికరాలు గదుల శు భ్రతను ఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆసుపత్రి జనరల్ బాడి సమావేశానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదలే ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందుతారని అలాంటి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ మెరుగైన వైద్యం పొందేలా చూడాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు ఉన్నప్పటికీ రోగులు ఇతర ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు పొందుతున్న విషయాన్ని ఎమ్మెల్యే వైద్యులు దృష్టికి తీసుకువచ్చారు ప్రజలకు మంచి వైద్యం అందిస్తున్నామని నమ్మకాన్ని వైద్యులు ఇవ్వాలని సూచించారు . ప్రభుత్వ ఆసు పత్రిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని తెలిపారు. పేదలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్యులు నిత్యం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సంబంధిత




వైద్యులకు సూచించారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కింద రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందిస్తోందని గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత సంబంధిత సిబ్బందిపై ఉందన్నారు ప్రజలకు ప్రభుత్వ ఉచిత సేవలు పొందాలని ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవోవిల్సన్ రాబర్ట్ తహసిల్దార్ రంగనాయకులు మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

ఎస్ఐ సుధాకర్ యాదవ్



రామగిరి అక్టోబర్ 30 మనంన్యూస్ : తెలుగు రాష్ట్రాలలో ఎంతో వైభ వోపే తంగా జరుపుకునే దీపావళి పండుగ వచ్చిందంటే చాలు పటాసుల మోత మోగుతుంది. సత్యసాయిజిల్లాఎస్పీరత్న, రామగిరి సర్కిల్ సిఐ శ్రీధర్ ఆదేశాల మేర కురామగిరి ఎస్ఐ సుధాకర్‌యాదవ్ దీపావళి పండుగలో బాణ సంచా కాల్చే టప్పుడుతగు జాగ్రత్తలు తీసుకో వాలని రామగిరి మండల ప్రజలకు ఎస్పైచూ సించారు. అలాగేచిన్నపిల్లలు బాణా సంచాకాల్చేటప్పుడు పెద్దల సహాయ సహకా రాలుఅందించి కాల్చిం చాలి.బాణాసంచాలతోప్రయోగాలుచేయ కూడదు, కాల్చ దంలోవిఫలమైన బాణా సంచాలను తిరిగి వెలిగించవద్దు అంటూ సూచించారు.

## పటాసుల విక్రయ కేంద్రాలు సందర్శించిన సిఐ

చెన్నేకొత్తపల్లి అక్టోబర్30 మనంన్యూస్ : సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాలతో స్థానిక మండల కేంద్రము జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన బాణాసంచా దుకాణాలను రామగిరి సర్కిల్ సిఐ శ్రీధర్ పరిశీలించారు. బాణసంచా దుకాణదారులతో మాట్లాడుతూ పటాసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని దుకాణదారులకు సూచించారు. అగ్నిమాపక భద్రతా చర్యలు పాటించాలని వారికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీధర్ తో పాటు ఎస్ఐ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# బాణసంచా దుకాణాలు అనుమతులు తప్పనిసరి

అమడగూరు అక్టోబర్ 30 మనంన్యూస్ : మండలంలో దీపావళి పండుగ సందర్భంగా పోలీస్ వారి అనుమతి లేకుండా బాణసంచా దుకాణాలు పెట్టడం, అమ్మడం చట్టరీత్యా నేరమని అమడగూరు ఎస్సై వెంకట నారాయణ తెలిపారు. నిబంధనల ప్రకారం లైసెన్సులు పొందిన వారు మాత్రమే దీపావళి సామాగ్రి దుకా ణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా బాణా సంచా దుకాణాలు పెట్టినా, అమ్మినా వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ టపాసుల విక్రయదారులు కచ్చితంగా ఈ నిబంధనలు పాటించాలి. అను మతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మండలంలో ఎక్కడైనా బాణసంచా అక్రమంగా నిల్వ ఉం చినా, విక్ర యాలు జరిపినా చర్యలు తప్పవు. ప్రమా దాలకు తావు లేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ బాణసంచా నిల్వ ఉంచాలి.



లైసెన్స్ పొందిన వారు కేటాయించిన ప్రదేశంలోనే దుకాణం ఏర్పాటు చేసుకుని టపా సులు విక్రయించాలి. నీరు, ఇసుక, తదితర, అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా దుకాణాల వద్ద సిద్ధంగా ఏర్పాటు చేసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా, అను మతులు లేకుండా అనధికార ప్రదే శాలల్లో నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా కఠిన చర్యలు తీసుకుం టామని తెలపడమైనది. దీపావళి పండుగ రోజు టపాసులు కాల్చే సమయంలోపిల్లలపట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయి స్తున్నా వెంటనే డయల్ 100 లేదా డయల్ 112కి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.

# త్రిలింగ క్షేత్ర దర్శనం, గిరి ప్రదక్షణకు ప్రత్యేక బస్సులు..

ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ

ధర్మవరం అక్టోబర్ 30 మనంన్యూస్ : ధర్మవరం ఆర్టీసీ డిపో ద్వారా త్రిలింగ క్షేత్ర దర్శనము, గిరి ప్రదక్షణకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. త్రిలింగ క్షేత్ర దర్శన నిమిత్తం ప్రతి సోమవారం అనంతపురం ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులున్నాయన్నారు. ఉదయం ఐదు గంటలకు బయలుదేరి తాడిపత్రి బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం, యాగంటి, మహానంది పుణ్యక్షేత్రాలను దర్శించుకుని తిరిగి అదే రోజు రాత్రి ధర్మవరం చేరుకుంటుందని తెలిపారు. ఈ స్పెషల్ బస్సుల్లో పెద్దలకు రు.640, 12 సంవత్సరాల లోపు పిల్లలకు రు.335 ఉందని తెలిపారు. నవంబర్ లో 4,11,18, 25వ తేదీలలో ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా అరుణాచలం వెళ్లే భక్తులకు కూడా గిరి ప్రదర్శన చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు ధర్మవరం నుండి బస్సు బయలుదేరి మరుసటి రోజు రాత్రి అరుణాచలంకు చేరుకుంటుందన్నారు. పెద్దలకు సూపర్ లగ్జరీ బస్సుల్లో రు.1400 ఎక్స్‌ప్రెస్‌లో రు.1100 చార్జీలు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ముందుగానే రిజర్వేషన్ చేసుకునే అవకాశం కలదన్నారు.ఈ గిరి ప్రదక్షణ నవంబర్ నెలలో 3,10, 17, 24వ తేదీలలో ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని భక్తాదులు వినియోగించు కోవాలని ఆయన కోరారు.

## బీడు భూములను సాగు భూములుగా మార్చాలి

ఎంపీడీవో విజయలక్ష్మి



**రాప్తాడు, అక్టోబర్ 30, మనం న్యూస్:** గ్రామాలలోని రైతులందరూ ఉపాధి హామీ పథకాన్ని సకాలంలో వినియోగం లోకి తీసుకువచ్చి బీడు భూములన్ని సాగు భూములుగా మార్చాలని ఎంపీడీవో విజయలక్ష్మి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని గాండ్లపర్తి గ్రామంలో పర్యటించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి పథకంలో పండ్ల తోటల పెంపకానికి ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. రైతులందరూ సకాలంలో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సచివాలయం ఉద్యోగులు స్థానిక ప్రజలందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నరేష్,ఎపీఓ సావిత్రి, పంచాయతీ కార్యదర్శి అరుణ ఫీల్డ్ అసిస్టెంట్ అశ్విని, ఏఎన్ఎం నాగమ్మ, మహిళ కానిస్టేబుల్ స్నేహలత, సచివాలయం ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు.

## నైపుణ్య గణనపై శిక్షణ



**పెనుకొండ అక్టోబర్ 30 మనంన్యూస్ :** పెనుకొండ నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం నైపుణ్య గణనపై నగర పంచాయతీ కమిషనర్ జి. శ్రీనివాసులు అధ్యక్షతన సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగాకమిషనర్మాట్లాడుతూరాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గణన సర్వే పై అవగాహన పెంచుకొని ప్రతి ఒక్కరూ ఈ సర్వే ద్వారాయువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా, ముందుకెళ్లాలని తెలిపారు. వీటివల్లయువతకుకొత్తఅవకాశాలుకల్పించవచ్చని పేర్కొన్నారు. నైపుణ్య యాప్ క్లస్టర్ మ్యాపింగ్ పై సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలోకమిషనర్,సంబంధితఅధికారులు,సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## శోకసంద్రంలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**నల్లమాడ అక్టోబర్ 30 మనంన్యూస్ :** నల్లమాడ మండల కేంద్రానికి చెందిన టీడీపీ కార్యకర్త వెంకట రమణ కుమారుడు విష్ణు వర్ధన్ నిన్నటి రోజున రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బుధవారం స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరా మర్శించారు. కదిరిలో ఇంటర్ చదువుతున్న కొడుకు ఎంతో ఆశగా పండుగ వేళ ఇంటికి రావాలని బయలుదేరి కాన రానీ లోకాలకు వెళ్లిపోయారని విష్ణు తల్లి కృష్ణమ్మ బోరున విలపించింది. చేతికి అందివచ్చిన కుమారుడు మృతి చెందడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 10 వేల రూపాయల ఆర్థిక అందించారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శివశంకర్ బుట్టి నాగభూషణం పాపారాయుడు అబ్బాస్ ఖాన్ సలాం ఖాన్ బాబావలి రవి శివారెడ్డి కేశవరెడ్డి టిడిపి జనసేన బిజెపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన జీవన్ జ్యోతి పాఠశాల విద్యార్థినీలు

హెడ్మాస్టర్ సిస్టర్ సుజాత



**ధర్మవరం అక్టోబర్ 30 మనంన్యూస్ :** అనంతపురం జిల్లాలో ఈ నెల 28వ తేదీన ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ధర్మవరం పట్టణంలోని జీవన్ జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి అండర్ 17 టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ సిస్టర్ సుజాత తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సి.వైష్ణవి, 8వ తరగతి చదువుతున్న ఎస్. ఐశ్వర్య లు టేబుల్ టెన్నిస్లో రాష్ట్రస్థాయికి పోటీలకు ఎంపిక కావడం నిజంగా గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు. మా పాఠశాలలో చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ప్రతిరోజు అభ్యాసాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంపికైన ఈ విద్యార్థినీలు నవంబర్ మూడవ తేదీ నుంచి 5వ తేదీ వరకు కర్నూలు జిల్లాలోని నంద్యాల డిఎస్ఏ స్టేడియంలోజరిగేరాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. తదుపరి విద్యార్థినిలకు హెడ్మాస్టర్ సిస్టర్సుజాతతోపాటుపాఠశాల ఉపాధ్యాయ బృందం,బోధనేతరబృందం,తోటివిద్యార్థులు, తల్లి దండ్రులుఅభినందనశుభాకాంక్షలు తెలియజేశారు.

## పౌరహక్కుల అవగాహన కార్యక్రమానికి విచ్చేసిన ఎస్సై, తహసిల్దార్



**తనకల్లు,అక్టోబర్ 30(మనంన్యూస్):** మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామ ఎస్సికాలనిలో పౌరహక్కుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ శోభ సువర్ణమ్మ, మరియు స్థానిక ఎస్ ఐ గోపి హాజరయ్యారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి పౌరుడికి హక్కులు అనేటివి ఉంటాయని, దానిని ప్రజలు సక్రమంగా వినియోగించు కోవాలని, అక్కడ ఆవేశానికి విచ్చేసిన మహిళలకు, రైతులకు పౌర హక్కుల సేవలు గురించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు ఉన్నటువంటిపౌరహక్కులుసేవలుగుర్తించి, సకాలంలో వాటిని వినియోగించుకోవా లని, అదేవిధంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పటికీ దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, ప్రజలందరూ ఐక్యమత్యంతో కలిసి ఉండాలని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

రామినేపల్లిలో పౌరహక్కుల దినోత్సవం



**రాప్తాడు, అక్టోబర్ 30, మనంన్యూస్:** మారుమూల గ్రామాలలోని ప్రజలందరూ చట్టాలపై అవగాహన పెంచుకొని సమస్యలు ఎదురైనప్పుడు సామరస్యంగా పరిష్కరించుకోవాలని తహసిల్దార్ విజయ కుమారి, రాప్తాడు సర్కిల్సీఐశ్రీహర్ష,పిలుపునిచ్చారు.రాప్తాడు మండలం రామినేపల్లి గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవ సమావేశం నిర్వహించారు. మండల అధికారులుమాట్లాడుతూస్థానికప్రజలకుసమస్యలుఎదురైనప్పుడు సామ రస్యంగా పరిష్కరించుకున్నప్పుడే మంచి ఫలితాలువస్తాయన్నారు. చిన్న చిన్న సమస్యలుఎదురైనప్పుడుతగాదాలుపడితేఇబ్బందులు ఎదురైతాయి అన్నారు.స్థానికులకుసమస్యలు ఎదురైనప్పుడు అందుబాటులో ఉన్న రెవిన్యూ, పోలీసులకుసమాచారంఅందించిపరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమం లో సర్పంచ్తిరుపాలు,సిపిఎంనాయకుడుపోతులయ్య,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**రాప్తాడు, అక్టోబర్ 30, మనంన్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులుఅందరూఆరోగ్యసూత్రాలు పాటించాలని వైద్యాధికారులు శివకృష్ణ, నారాయణస్వామి పిలుపునిచ్చారు. బుధవారం రాప్తాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో వైద్యాధికారులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు వ్యక్తిగత పరిశుభ్రతపాటించాలనికోరారు.ఆరోగ్యంగాఉంటేనేతెలివి తేటలు పెరుగుతాయిఅన్నారు.విద్యార్థులుఅనారోగ్యానికిగురైనవెంటనేస్థానిక ప్రభుత్వా సుపత్రుల్లోచికిత్సలుచేయించుకోవాలనికోరారు.కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రజిత, కిషోర్, అరుణ, లీలావతి, అనిత, లక్ష్మి పాల్గొన్నారు.



## బికేఎస్‌లో...ట''పాస్ నిర్వాహకుల బరితెగింపు

- పంచాయతీ అనుమతులకు తిలోదకాలు
- పోలీస్, రెవెన్యూ, ముఖ్య కూటమి పాలకులను స్మరించుకున్నామంటూ అవాకులు
- పంచాయతీ ఆదాయానికి భారీగా గండి
- పలు ప్రభుత్వ శాఖల పన్నులకు పంగనామం
- అధిక ధరలతో టపాస్ విక్రయాలు చేస్తూ సామాన్యులను లూటీ

**బుక్కరాయసముద్రం, అక్టోబర్ 30 మనం న్యూస్ :** అనంతపురం నగర కేంద్రానికి అనుకొని ఉన్న బుక్కరాయసముద్రం మండలంలో టపాస్ నిర్వహకులు బరితెగించారు. బుక్కరాయ సముద్రం పంచాయతీ నుండి పటాకుల స్టాల్స్ నిర్వాహకు సంబంధించి పంచాయతీ నుండి ఎలాంటి అనుమతి పొందకుండా తాము పోలీస్, రెవెన్యూ, అధికార పార్టీకి చెందిన కూటమి నేతలను మరోలా మామూళ్లతో స్మరించుకున్నామంటూ బరితెగింపు మాటలకు పదును పెట్టారని తెలిసింది. ఇదే కాక పలు ప్రభుత్వ శాఖలకు చెల్లించాల్సిన పన్నులకు సైతం పంగనామం పెట్టి అధిక ధరలతో సామాన్యులను లూటీ చేయడం లక్ష్యంగా వ్యాపారం చేసుకునేలా ద్వారాలు తెరిచారని తెలిసింది. అడ్డ దిడ్డంగా అనధికారికంగా షాపులు ఏర్పాటు మండల పరిధిలో టపాకులు అధిక ధరలకు విక్రయించడమే లక్ష్యంగా పలు షాపులను అనధికారి కంగా అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసుకున్నారనిసమాచారం. తాము నిర్ణయించిందే ధర అని తమ జోలికి ఎవరూ రారని ఓ ముఖ్య ప్రజా ప్రతినిధి బంధువులు తమకు అన్ని రకాల అనుమతులుమంజూరుచేశా రని ఆ నిర్వాహకులు బహాటంగా చెబుతుండడం చూసి పలువురు అవాక్కవుతున్నారు. ఆ టపాస్ స్టాల్స్ ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఇంత చేస్తున్న సంబంధిత తహసిల్దారు, సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ అటువైపు వెళ్లి వారిని మందలించిన దాఖలాలు కూడా లేవు. కనీసం విక్రయాలు జరిపే ప్రదేశంలో కనీస నిబంధనలు కూడా పాటించకుండా ప్రజల



ప్రాణాలతో నిర్వాహకులు చెలగాటమాడుతున్నారని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ విషయంపై, పంచాయతీ అనుమతులు లేకుండా అడ్డదిడ్డంగా ఇష్టానుసారంగా ఏర్పాటు చేసిన పటాకుల స్టాల్స్ నిర్వాహణ విషయంపై మామూళ్ల ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికార పార్టీ కూటమి నేతలు, స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారులుఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాలి.

# స్వర్ణకారుల కార్పొరేషన్ చైర్మన్ పదవి విశ్వబ్రాహ్మణులకు కేటాయించాలి

సీఎం చంద్రబాబుకు విన్నవించిన భాస్కర్‌బాబు – వరదబాధితుల సహాయార్థం రూ.10 లక్షలు చెక్కు అందజేసిన శంకర్రావు





**అనంతపురం, అక్టోబర్ 30 మనం న్యూస్ :** తాముఅధికారంలోకి వస్తే స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభపరిణామమని పంచవృత్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు అన్నారు. అయితే ఈ కార్పొరేషన్ చైర్మన్ పదవిని అనాదిగా స్వర్ణకార వృత్తిలో ఉన్న విశ్వబ్రాహ్మణులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబును బుధవారం విజయవాడలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం రూ.10 లక్షల చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. బీసీల సమస్యలు పరిష్కరించాలని సీఎంను కోరారు. చేనేతల కార్పొరేషన్‌కు అదే సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పిస్తున్నారన్నారు. అదేవిధంగా స్వర్ణకారుల సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన విశ్వబ్రాహ్మణులకు చైర్మన్, డైరెక్టర్ల నియామకంలో 50శాతం అవకాశం కల్పిస్తే స్వర్ణకారుల అభివృద్ధి బాటలు వేసిన వారవుతారని పేర్కొన్నారు. ఎందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు భాస్కర్ బాబు తెలిపారు. కార్యక్రమంలోజాతీయఅధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్ యాదవ్, అనంతపురంజిల్లాబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు భాస్కర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ బాబు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మిరప రైతులకు గోద్రెజ్ రాషీన్ బాన్ భరోసా..

**అనంతపురం, అక్టోబర్ 30 మనంన్యూస్ :** మిరప మొక్కలో కీలకమైన ఆర్థిక భాగమైనందున మిరప సాగులో పువ్వులు విజయానికి అత్యంత కీలకం. ఈ కీలకమైన వాస్తవాన్ని గుర్తించి, ఈ కీలకమైన మొక్కల నిర్మాణాలను రక్షించే శాస్త్రీయ పరిష్కారాలను రైతులు స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. పూత సమయం అంటే రాషిన్బాన్ సమయం అని జిఏవిఎల్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్‌కె రాజవేలు పేర్కొన్నారు. ఈ రోజు మిరప రైతులు తమ పంట ఎదుగుదల పరంగా సరైన సమయంలో సరైన పోషకాలను అందేలా చూసుకోవాల్సి ఉంది. అదే సమయంలో భూసారం కోల్పోకుండా (అబియోటిక్) చూసుకోవాలి. పురుగు మందుల అశాస్త్రీయ కలయికలు పంటలను మరియు పర్యావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఇది పంట దిగుబడిని ప్రభావితం చేయడమే కాకుండా వారిపొలాల సున్నితమైన పర్యావరణ




సమతుల్యతను కూడా దెబ్బతీస్తుంది. ఈ సమస్యలను రాషి న్బాన్ పరిష్కరిస్తుంది. పంట నాటిన 45-75 రోజుల వద్ద రాషిన్బాన్ ఉపయోగించినప్పుడు, సమర్థ వంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. ఇది ఒకసారి వినియోగిస్తేనే తామర పురుగు (త్రిప్స్), లెపిడోప్టెరాన్స్, పచ్చ దోమ ( హాపర్స్), నల్లి (మైట్స్)తో సహా అనేకరకాలకీటకాలను నాశనం చేస్తుంది. ఇది రైతులకు సమయం, కృషిని ఆదా చేస్తుంది, వారి పంట యొక్క ఆర్థికవిలువను కాపాడుతుందన్నారు

# నేరాల నియంత్రణ శాంతిభద్రతలు పరిరక్షించాలి

– మట్కా పేకాట గంజాయి ఇసుక అక్రమ రవాణా ప్రత్యేక దృష్టి ఉంచండి

– ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడమే మన బాధ్యత – జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం, అక్టోబర్ 30( కలెక్టరేట్ ) మనం న్యూస్ :** నేరాలు నియంత్రించి శాంతి భద్రతలు పరిరక్షించడంలో పోలీసుల బాధ్యత ఎంతో ఉందని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అన్నారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు మరియు ఇతర కేసుల నమోదు, ఛేధనల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, సిడి ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించి, ప్రజాజీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడం మన భాధ్యతఅన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలి అన్నారు. ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుంది. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలి. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించండి. రాంగ్ రూట్ లో వచ్చు వాహనాలపై, ఓవర్లోడ్, ట్రిపుల్ రైడ్, హెల్మెట్ లేకుండా మరియు రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై ఈ చలాన ద్వారా ఫైన్లు విధించాలని ఆదేశించారు. ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని సూచించారు. కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. మట్కా, పేకాట, గంజాయి, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని... ఫ్యాక్షన్ ప్రభావిత/సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలని...తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయనిసూచించారు. అనంతరం జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ఫోక్స్,రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సిఆర్ పి సి కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్‌బిడబ్ల్యూ ఎస్ , ఎన్‌టిపిఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగాపోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తీ చేయడం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ ఈ సమావేశంలో అడిషనల్ యస్.పి. డి.వి. రమణమూర్తి, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రవిబాబు, శ్రీనివాస్, రామకృష్ణుడు, మహబూబ్ బాషా, జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# నూతన డీఈఓ ప్రసాద్‌బాబుకు అభినందనలు



**అనంతపురం, అక్టోబర్ 30 మనంన్యూస్ :** నూతన డీఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఎం.ప్రసాద్‌బాబును ఏపీ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఓబుళపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. సురేష్ కుమార్, జిల్లా నాయకులుపి.జె.వి.భాస్కర్‌రెడ్డి,అల్తాఫ్‌హుస్సేన్, వీరాంజనేయులు, త్యాగరాజు తదితరులు కలిసి దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ప్రసాద్‌బాబు గతంలో అనంతపురం జిల్లాలో పని చేసిన అనుభవంతో 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని, జిల్లాస్థాయిలో పెండిరగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలి అని విజ్ఞప్తి చేశారు.

# మద్యం షాపు మార్చండి




**అనంతపురం, అక్టోబర్ 30 మనంన్యూస్ :** నగరంలోని బళ్లారి చౌరస్తాలోని షాప్ నెంబర్ 16.. సుధా వైన్స్ తొలగించాలని, అక్కడి నుంచి మరో ప్రాంతానికి తరలించాలని మహిళలు, దళిత తేజం రాష్ట్ర అధ్యక్షులు మనువుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. బళ్లారి చౌరస్తాలో వందలాది మంది మహిళలుఆందోళనకుదిగారు. ఈ సందర్భంగా దళిత తేజం రాష్ట్ర అధ్యక్షులు మనవుల ఈశ్వరయ్య మాట్లాడుతూ.. బళ్లారి చౌరస్తా నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రాంతమని, అలాంటి ప్రాంతంలో వైన్ షాప్ ఏర్పాటు చేయడం కారణంగాప్రయాణీకులుతీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తాగుబోతులునిత్యంప్రయాణికుల్ని,స్థానికమహిళల్నివేధింపులకు గురి చేస్తున్నారనిఆరోపించారు. ఈవిషయంపైఅనంతపురంఅర్బన్‌ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,ఎక్సైజ్‌శాఖఅధికారులకుఫిర్యాదుచేసినప్పటికీపట్టించుకోవడం లేదని ఆవేదనవ్యక్తంచేశారు. తక్షణమేసుధావైన్స్‌నుఅక్కడినుంచి తొలగించాలని మహిళలు, దళిత తేజం రాష్ట్ర అధ్యక్షులు మనవోలు ఈశ్వరయ్య డిమాండ్ చేశారు.





కళ్యాణదుర్గం అక్టోబర్ 30 మనంన్యూస్ :
కళ్యాణదుర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు దేవినేని అవినాష్ జన్మదినం వేడుకలు ఈ సందర్భంగా ఎం కొండాపురం ఏకగ్రీవ సర్పంచ్ జి త్రివేణి లాల్ కృష్ణ మండల నాయకుల ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్‌లో కేక్ కట్ చేసి అక్కడున్న ప్రజలకు మూడు పూట్ల భోజన సదుపాయం కల్పించారు ద
ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల బండ్ల సురేంద్ర మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గోళ్ల సర్పంచ్ కవితా బొజ్జన్న పాల బండ్ల హనుమంత రెడ్డి ఊటంకి రామాంజనేయులు వై సుధాకర్ నాయుడు మీసేవ బాబు పాల బండ్ల నవీన్ చౌదరి నరేష్ చౌదరి షేక్షావలి పెద్దింటి ఎర్రి స్వామి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు